**ఆకాశవాణి హైదరాబాద్ విభాగం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 29.06.2025** **సమయం : 18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. దేశంలో 90 కోట్ల మంది ప్రజలు తమ ప్రభుత్వం అందిస్తున్న ఏదో ఒక సామాజిక భద్రతా పథకాల ప్రయోజనాన్ని పొందుతున్నారని మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. నిజామాబాదులో ఏర్పాటు చేసిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభించారు.
3. పేదలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలను అందించడానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక చేపట్టిందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.
4. హైదరాబాద్ లో ఆషాడమాసం తొలి ఆదివారం సందర్భంగా గోల్కొండ కోట జగదాంబిక ఆలయంలో బోనాల సందడి వైభవంగా కొనసాగుతోంది.

……………………………………………

**మన్ కీ బాత్**

మన దేశానికి ప్రజాస్వామ్యమే ఆయువుపట్టు అని, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ప్రజలు ఎన్నటికి సహించరని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. ఈరోజు ఆకాశవాణి మన్ కీ బాత్ కార్యక్రమంలో మాట్లాడుతూ… దేశంలో అత్యవసర పరిస్థితి విధించి, 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా - 'సంవిధాన్ హత్యా దివస్' జరుపుకుంటున్నామని పేర్కొన్నారు.

బైట్ … ఎమర్జెన్సీ

మహిళల నేతృత్వంలో అభివృద్ధి మంత్రం దేశానికి కొత్త భవిష్యత్తును సృష్టిస్తోందని, మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ప్రధానమంత్రి అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలోని భద్రాద్రీ కొత్తగూడెం జిల్లా స్వయం సహాయక బృందాలు సాధించిన విజయాల గురించి తన ప్రసంగంలో ఆయన ప్రస్తావించారు.

బైట్ ... నరేంద్రమోదీ

ఈ సందర్భంగా ప్రధానమంత్రి తన మన్ కీ బాత్ లో భద్రాద్రీ కొత్తగూడెం జిల్లా మహిళలు చేసిన భద్రాద్రీ మిల్లెట్ మ్యాజిక్, గిరి సానిటరీ ఫ్యాడ్స్ గొప్ప కార్యక్రమాన్ని ప్రసంశించడంపై జిల్లాలోని స్వయం సహాయక సభ్యురాలు వెంకటలక్ష్మీ తన సంతోషాన్ని ఆకాశవాణితో పంచుకున్నారు.

బైట్ .. తెలంగాణ, భద్రాద్రీ మహిళలు

దేశంలో అత్యధిక శాతం ప్రజలు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఏదో ఒక సామాజిక భద్రతా పథకాల ప్రయోజనాన్ని పొందుతున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. దాదాపు 95 కోట్ల మంది ప్రజలు ఈ సామాజిక భద్రతా పథకాల ప్రయోజనాన్ని పొందుతున్నట్లు అంతర్జాతీయ కార్మికసంస్థ తన నివేదికలో ప్రస్తావించిందని ప్రధానమంత్రి వెల్లడించారు.

బైట్ ... స్కీమ్స్

ఇటీవల జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల గురించి పేర్కొంటూ... ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం సముద్ర తీరంలో మూడు లక్షల మందితో కలిసి యోగా చేసి, అరుదైన రికార్డును సృష్టించడం ఎంతో అద్భుతమైన విషయమని ప్రధానమంత్రి అన్నారు.

బైట్ ... యోగా

డాక్టర్లను, చార్టడ్ అకౌంటెంట్లలు సమాజంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని, వాళ్ళు మన జీవితాలను ఎంతో మెరుగు పరుస్తారని ప్రధానమంత్రి పేర్కొన్నారు. జులై 1న డాక్టర్లు, ఛార్టడ్

అకౌంటెంట్ల జాతీయ దినోత్సవాలు జరుపుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రధానమంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

యువతరం చైతన్యానికి, ఆత్మ విశ్వాసానికి బోడో ల్యాండ్ చిరునామాగా మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. బోడో ల్యాండ్ సిఈఎమ్ కప్ కో బోడో ప్రాంతంలో జరుగుతోంది. ఇది కేవలం ఫుట్ బాల్ టోర్నమెంట్ కాదని సమిష్టి తత్వానికి, ఐక్యతా భావానికి వేదిక అని ప్రధానమంత్రి అభివర్ణించారు. దాదాపు 3,700 జట్లు, 70 వేల మంది క్రీడాకారులు ముఖ్యంగా మహిళలు భాగస్వాములయ్యే ఈ క్రీడా వేడుక దేశ క్రీడా చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

బైట్ .....

**ఎం కెబి. రియాక్షస్**

**ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగం పై పలువురి స్పందన ....**

**బైట్స్**

**అనౌన్స్మెంట్**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదాన్ని ఆకాశవాణి ఈ రాత్రి 8 గంటలకు పున:ప్రసారం చేస్తుంది.

**బోనాలు:**

హైదరాబాద్ లో బోనాల సందడి ఆషాడమాసం తొలి ఆదివారం పురస్కరించుకుని వైభవంగా కొనసాగుతోంది. గోల్కొండ కోట అమ్మవారి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో బోనాలు సమర్పించారు. అలాగే హైదరాబాద్ మహంకాళి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ ఇంద్రకీలాద్రి పై కొలువైన దుర్గమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు.

డెస్క్

**పసుపు బోర్డు :**

నిజామాబాదులో ఏర్పాటుచేసిన పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభించారు. ఈ బోర్డు ఏర్పాటుతో 40 ఏళ్ల కలను సాకారం చేశామని ఆయన పేర్కొన్నారు. కార్యాలయంలో ప్రదర్శనకు ఉంచిన పసుపు ఉత్పత్తులను హోమ్ మంత్రి పరిశీలించారు. నిజామాబాద్ పసుపు పంటకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. ఈ ప్రాంతం పసుపు పంటకు రాజధాని వంటిదని కిసాన్ సభలో ఆయన పేర్కొన్నారు. 2030 నాటికి ఒక బిలియన్ డాలర్ల విలువ గల పసుపును ఎగుమతి చేయడమే లక్ష్యంగా రైతులు నిర్దేశించుకోవాలని ఆయన కోరారు. పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్.. రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క.. ఎంపీలు అర్వింద్, కె. లక్ష్మణ్, పసుపు బోర్డు ఛైర్మన్ గంగారెడ్డి పాల్గొన్నారు.

<u>బైట్</u> .............

పిటిసి

**పేదల ఆరోగ్యం :**

పేద ప్రజలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం విస్తృత కార్యాచరణ ప్రణాళిక చేపట్టిందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ఎండపెల్లి లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి వెల్గటూర్ మండలానికి చెందిన 92 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను, 81 కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కులను, లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

జగిత్యాల జిల్లా, పీటీసీ